# అక్రమాల కమీషనర్ వద్దండీ!

గూడూరు మునిసిపల్ కమీషనర్ అజయ్‌కిషోర్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ ఛైర్మన్ కోడూరు కల్పలత 28వతేది నెల్లూరులో, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. మునిసిపాలిటీలో పలు అక్రమాలకు పాల్పడిన అజయ్

## నిరాహారదీక్షలో గూడూరు ఛైర్‌పర్సన్

కిషోర్‌ను ప్రభుత్వం వారం రోజుల క్రితం గూడూరు నుంచి బదలీ చేసింది. అయితే ఎమ్మెల్యే బల్లిదుర్గా ప్రసాద్ ప్రమేయంతో అతడ్ని మళ్లీ ఇక్కడే నియమించారు. అవినీతి అధికారులను చొక్కా పట్టుకొని నిలదీయమని చెప్తుంటాడు - ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇటు వంటి అవినీతి పరులకు ఆశ్రయం కల్పించినందుకు ఆయన ప్రభుత్వాన్ని అదే పని చేయాలా?

## మార్కెట్‌లో దీపం గ్యాస్ కనెక్షన్లు!

దీపం గ్యాస్ పథకం సంగం మండలంలో దారి తప్పిపోయింది. 15వ విడత జన్మభూమి కార్యక్రమంలో మండలానికి 193 గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయి. వీటిని పొదుపులక్ష్మి గ్రూపు లీడర్లు సంగంలోని రెండు ప్రైవేట్ దుకాణాల్లో పెట్టి అమ్మకాలు చేస్తున్నారు. సిలిండర్ 15 వందల రూపాయలకు ఇస్తుండడం వల్ల ఇప్పటికే పలు సిలిండర్లు అమ్ముడు పోయాయి. బహిరంగంగా మార్కెట్‌లో సిలిండర్లు పెట్టి అమ్మకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొనే అధికారే లేరా?



దుత్తలూరు జడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న వై.టి. నాయుడు.

# అక్కడ కొలువు - ఇక్కడ నెలవు

ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే జిల్లాలోని పాఠశాలల పనీతీరు నత్తనడకతో ప్రారంభమయ్యింది. ఎక్కువ శాతం స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులు ఉద్యోగం గ్రామీణ ప్రాంతాల్లో చేస్తూ నివాసం నెల్లూరులో వుంటున్నారు. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేస్తున్నారో అక్కడే నివాసం

## మరి చదువుకు చోటు ఎక్కడ?

వుండకుంటే చర్య తీసుకొంటామని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేసే స్కూళ్లలో టీచర్లు వెళ్లే బస్సు ఆలస్యమైతే ఇక ఆ రోజు పాఠశాలలోని పిల్లలకు అనధికార సెలవే. వారంలో కనీసం రెండు రోజుల పాటు ఈ విధంగా జరుగుతుండడం వల్ల అంతంత మాత్రంగా స్కూళ్లకు వచ్చే విద్యార్థులు మధ్యలోనే చదువుమానేస్తున్నారు. పలువురు ఉపాధ్యాయులు ట్యూషన్లు నిర్వహించే విషయంలో చూపించే శ్రద్ధ బడికి వెళ్లడంలో చూపడం లేదు.

## గూడూరు మునిసిపాలిటీకి మిగులు బడ్జెట్!

గూడూరు పురపాలక సంఘం 2001 - 2002 ఆర్థిక సంవత్సరానికి 11లక్షల 83వేల మిగులుతో బడ్జెట్‌ను ఆమోదించింది. ఈ సమావేశానికి మునిసిపల్ ఛైర్మన్ కోడూరు కల్పలత అధ్యక్షత వహించారు. అన్ని పార్టీలు, వర్గాల కౌన్సిలర్లు అయిష్టంగానే ఈ బడ్జెట్‌ను ఆమోదించారు. బడ్జెట్‌పై చర్చ తెలుగుదేశం కౌన్సిలర్ గిరి సురేంద్రనాథ్ ప్రారంభించారు. బడ్జెట్‌ను తమ పార్టీ

తొరవ 8వ పేజీలో

# ఈ వార్డెన్ అవినీతికి గార్డియన్

ఇందుకూరుపేటలోని బిసి బాలికల హాస్టల్‌లో అవినీతి రాజ్యమేలుతూంది. హాస్టల్ వార్డన్ బియ్యం బస్తాలను బ్లాక్ మార్కెట్‌కు తరలించడంలో ఘనాపాటిగా వున్నట్లుంది. హాస్టల్‌కు బియ్యం రాగానే బస్తా 450 రూపాయల చొప్పున అమ్మేస్తున్నదట. పిల్లలకు చాలీచాలకుండా అన్నం పెడుతూ, కుళ్లిపోయిన కూరగాయలు వాడుతున్నదని పిల్లలు లబోదిబోమంటున్నారు. హాస్టల్ రిజిస్టర్‌లో పిల్లల సంఖ్య 105. నిజంగా హాస్టల్‌లో వుండేవారు 70, 80 మందికి మించరు; అయినా లేని పిల్లల పేరుతో రేషన్ లెక్క చూపి వార్డన్ మాయం చేస్తున్నదట. తన అవినీతి కార్యకలాపాలకు అడ్డుగా నిలిచాడన్న కక్షతో వాచ్‌మెన్‌ను ఇందుకూరుపేట నుంచి వెంకటాచలంకు డిప్యూటేషన్‌పై పంపిందట. పిల్లలను పస్తులతో మాడ్చి, లాభపడుతున్న వార్డన్‌పై బిసి సంక్షేమాధికారికి విచారణ జరిపే తీరికలేదా?

## బ్లాక్‌మార్కెట్‌లో పుస్తకాలు!

కావలిలో కొందరు పుస్తక విక్రేతలు ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను దాచిపెట్టి అధిక ధరలకు అమ్ముకొంటున్నారు. ఇంగ్లీషు మీడియంకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను విజయవాడ నుంచి తెచ్చి డిమాండ్‌ను బట్టి అధిక ధరలకు అమ్ముతున్నారు. 15 రూపాయల ధర పలికే పుస్తకాన్ని బ్లాక్ మార్కెట్‌లో 45 రూపాయలకు అమ్ముతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో

## జిల్లావార్తలు

పుస్తకాల పంపిణీ సక్రమంగా జరగకపోవడం వల్ల విద్యార్థుల తల్లితండ్రులు బ్లాక్‌లో పుస్తకాలు కొనక తప్పడం లేదు.

## హడలెత్తిస్తున్న పడమటి గాలులు

గత కొద్ది రోజులుగా వీస్తున్న పడమటి గాలులకు పొదలకూరు మండల ప్రజలు హడలిపోతున్నారు. తెల్లవారు జాము నుంచి మొదలయ్యే గాలి రాత్రి వరకు ఉధృతంగా వీస్తున్నది. మధ్యాహ్న వేళల్లో వీస్తున్న వేడి గాలులకు వృద్ధులు, పిల్లలు తట్టుకోలేక పోతున్నారు. గాలుల కారణంగా వ్యవసాయ బావుల్లో నీరు అడుగంటిపోయింది. విద్యుత్ తగలు తెగిపడుతుండడం వల్ల తరచూ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. పూరిళ్ల కప్పులు ఎగిరి పోతున్నాయి. మామిడి, నిమ్మ రైతులను ఈదురు గాలులు కృంగదీస్తున్నాయి.

## ఎన్నికల్లో పోటీ చేసే వైశ్యులకు సాయం!

ఎమ్పీటిసి, జడ్పీటిసి ఎన్నికల్లో పోటీ చేసే ఆర్యవైశ్యులకు నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందట. పోటీ పడే ఆర్యవైశ్యులు తనను కలవమంటున్నారు జిల్లా ఆర్యవైశ్య సంఘాధ్యక్షుడు వాకాటి తిరుపాలు శెట్టి. వైశ్య సోదరులకు భలే మంచి ఛాన్స్!

తొరవ 12వ పేజీలో









శుభాకాంక్షలు

మాకు అత్యంత ఆప్తుడు, మంచి మిత్రుడు

శ్రీ మునుకూరు రవికుమార్ రెడ్డి గారు

నెల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా నియమింపబడిన శుభసందర్భంలో వారు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలుపుచున్నాము.

దేవిరెడ్డి మాధవ రెడ్డి - పర్సన్ ఇన్‌ఛార్జి - వల్లూరు - ముత్తుకూరు మండలం

# మంత్రి పంతం

2వ పేజీ కొరవ

రిజర్వుడు అయినా వైటనే వరించారు - ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాదాల జానకిరాం మంత్రాంగం ఏదో వున్నట్లుంది దీని వెనుక!

కాంగ్రెస్‌కు అభ్యర్థులు దొరకడమే కష్టం అనుకున్నారు మొదట. కాని నామినేషన్ల సమయానికి ఆ అక్కర ఏదీ ఏర్పడలేదు. ఏ నియోజకవర్గానికా నియోజకవర్గంలో స్థానిక కాంగ్రెస్ నేతలు గట్టి అభ్యర్థులనే రంగంలోకి దించగలి గారు. చాలా స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను చూసి తెలుగుదేశం హడలి పోయే పరిస్థితి ఏర్పడింది. సంగంలో తుంగా దయాకర్‌రెడ్డి దెబ్బకు తన సోదరుడ్ని అభ్యర్థిగా దింపవలసి వచ్చింది - ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డికి! తమ్ముడైతే చనిపోయిన తమ తండ్రి ఫోటో చూపించి ఓట్లడగ వచ్చునన్నది ప్రసన్న ఎత్తుగడ! దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు కాంగ్రెస్ భయం తెలుగుదేశంలో ఎంత దట్టంగా వుందో! బోగోలులో సైతం అంతే! ఆత్మకూరు, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని జడ్పీటిసిలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు ఉత్సాహంతో ఉరకలేస్తున్నారు. ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య, మేకపాటి చంద్రశేఖరరెడ్డిలిర్వురూ అసెంబ్లీ ఎన్నికల నాటి పంతాలు, పట్టింపులు సృష్టించుకొని, తమ ప్రతిష్టగా భావించి పోరాటం జరుపుతున్నారు. ఈ స్థానాలన్నిటిలో పోటీ ఉద్రిక్తంగా వుండబోతుంది.

అయితే తెలుగుదేశం వలె జిప ఛైర్మన్ పదవికి తమ అభ్యర్థి ఎవరో స్పష్టంగా సూచనలివ్వడానికి కాంగ్రెస్ సిద్ధపడడం లేదు. జడ్పీటిసి ఎన్నిక ఫలితాలు వచ్చిన తర్వాతనే అభ్యర్థిత్వ ప్రకటన చేయాలని నిర్ణయమట. ఛైర్మన్ అభ్యర్థులకు అర్హతలు నిర్ణయిస్తూ పిసిసి ఒక మార్గదర్శక సూత్రావళి విడుదల చేసింది. నేరచరిత్ర కల్గినవారు, క్రిమినల్ కేసులు పెండింగ్‌లో వున్నవారు అనర్హులని; కనీస విద్యార్హత డిగ్రీ అని పిసిసి నిర్దేశించింది.

***

అభ్యర్థుల ఎంపిక నామినేషన్, తంతుతో తలమునకలుగా వుండడంతో ఏ పార్టీ కూడా ఇప్పటి వరకు ప్రచార పర్వానికి నాంది పలుకలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకటి రెండు రోజుల్లో జిల్లాలో పర్యటించ వచ్చని తెలుస్తోంది. కాంగ్రెస్‌కు సంబంధించి మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి జిల్లా అంతటికీ సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రచారంలో సభలు, ప్రదర్శనల కంటె గ్రామస్థాయి మంతనాలకు ప్రాధాన్యత అన్నట్నారు. అభ్యర్థులకు వనరుల కల్పన బాధ్యత సైతం జనార్దనరెడ్డి గారే స్వీకరించడం విశేషం.

## గెలుపు సిరికి

మొదటి పేజీ కొరవ

లభిస్తున్న అరుదైన అవకాశాన్ని కాంగ్రెస్ నేతలు దుర్వినియోగం చేస్తున్నారు. నిరిరామోకాలడ్డుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ కొంచెం ఉత్సాహం పుంజుకొని పనిచేసినా ఈ ఎన్నికల ఫలితాలు తెలుగుదేశం పార్టీకి మరణశాసనం కావడం ఖాయం.

## సణుగుడు

2వ పేజీ కొరవ

కమీషనర్ దాపురించాడు. అతగాడి గత చరిత్ర సమస్తం ప్రభుత్వ ధన స్వాహా పరాయణత్వమేనట! మొదట సిటీగా చేరితే - కమర్షియల్ ట్యాక్సెస్ కార్యదర్శి అతడిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు; ఎంటర్‌గా వేస్తే పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ అతగాడు మాకు వద్దని త్రిప్పి పంపేశారు; బాపట్లలో అయితే ఏకంగా సస్పెండ్ చేశారు; సవాలక్ష ఫిర్యాదులు పెండింగ్‌లో వున్నాయి. అంతటి ఘనతర నేపథ్యం కల్గిన వ్యక్తిని తమ శాఖలోకి తీసుకొని, కమీషనర్ పదవి ఇచ్చిన మునిసిపల్ అధికారులను వేనోళ్ల కీర్తించాల్సిందే!

వచ్చినవాడు - వెనుకటి గుణం ఏ మాత్రం మానలేదు. కౌన్సిల్ తిరస్కరించిన పనులకు బిల్లులు మంజూరు చేయడం; కలెక్టర్ నిషేధపు ఉత్తర్వులు పంపినా లోకాస్ట్ శానిటరీ లెట్రిన్ల పేరుతో లక్షలు డ్రా చేయడం; కంటింజెన్సీ పద్దుల పేరుతో రోజూ పది, పదిహేను వేలు గుటకాయ స్వాహా చేయడం - ఇదీ ఇతడి దినచర్య! ఛైర్మన్ అతడితో వేగలేక ట్రాన్స్‌ఫర్ చెయ్యమని మునిసిపల్ మంత్రికి మొరపెట్టుకొంటే - ఆయన విచారణ జరిపి అటువంటి వాడ్ని ఏకంగా డిస్మిస్ చేయాల్సిందేనని ఘనంగా పత్రికా ప్రకటన కూడా చేశాడట. గూడూరు ఎమ్మెల్యే వెంటనే మంత్రిని బలవంతపెట్టి ట్రాన్స్‌ఫర్ నిలిపేశాడు; దానితో ఇతగాడు మరీ బరితెగించి ప్రవర్తించడం నేర్చుకొన్నాడట. అది శ్రుతిమించి ఛైర్మన్ పంతకం ఫోర్జరీ చేసే వరకు వెళ్లింది. ఆమె పోలీసుకు ఫిర్యాదు చేసింది. దానితో మంత్రికి కదలిక వచ్చి బదలీ ఉత్తర్వులు పంపాడు. కానీ ఎమ్మెల్యే మళ్లీ చక్రం అడ్డేశాడు. ఫోర్జరీ నేరం మీద లాకప్‌లో వుండవలసిన వాడు మళ్లీ కమీషనర్‌గా తిరిగి వచ్చాడు. ఎమ్మెల్యే వెంకటగిరిలో కడుతున్న భూరి భవంతికి రెండు లారీల సిమెంట్, ఒక లారీ ఇనుప కమ్ములు పంపాడట - దానితో అతడి తప్పులన్నీ ఒప్పులైపోయాయి. ఇంకే దారీ కన్పించక ఛైర్మన్ కల్పలత ఆమరణ నిరాహార దీక్షకుపక్రమించింది.

మనిషికొక మాట, గొడ్డుకొక దెబ్బ - అంటారు పెద్దలు. ఈ కమీషనరు మనిషి వలె కన్పడడం లేదు. మనిషే అయితే ఛీ అన్నా మారుపట్టుకొని వ్రేలాడడు కదా? అటువంటి నరపశువులను నెత్తికెక్కించుకొంటున్న తెలుగుదేశం నేతలకు ఇంక దేనితో పోల్చాలో నోటైతే రావడం లేదు.

## నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ కొరవ

పేరుతో వచ్చిన వార్త విషయమై చెన్నపల్లిపాళెం ప్రధానోపాధ్యాయురాలు వివరణ పంపారు. సంచయిక పొదుపు ఖాతాలో డబ్బును ఉపాధ్యాయుడు జాజేయలేదని; ఈ డబ్బు విద్యార్థులు అడిగిన వెంటనే ఇవ్వడంలో వున్న కొన్ని ఇబ్బందుల దృష్ట్యా అపోహలు ఏర్పడ్డాయి తప్ప, డబ్బెక్కడికీ పోలేదని చెప్పారామె!


అన్ని రకాల మందులు లభించును

వివేకా మెడికల్స్

పొగతోట, నెల్లూరు

ఫోన్: 327691





